## సిద్ధేశ్వర పీఠాధిపతి కి' గురు' సన్మానం - జ్ఞానం అందించి విద్యను ప్రసాదించేవాడే గురువు



ఉరవకొండ, జూలై 10 (అనంత ప్రభ)

గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా గురువారం వెలిగొండలోని సిద్దేశ్వర పీఠాధిపతి కి బిజెపి నాయకులు గురు సన్మానం చేపట్టారు.

. హిందూ సంస్కృతిలో తల్లిదండ్రులు గురువు దైవం అన్నారు. గురువు స్థానం తర్వాతనే దైవానికి ప్రాముఖ్యతను ఇచ్చారు. గురువు అంటే అజ్ఞానాన్ని పారదోలి విజ్ఞానాన్ని అందించే వారన్నారు.. గురు శిష్యుల పరంపరకు ఏకలవ్య స్థానం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందన్నారు. జ్ఞానాన్ని అందించి విద్యను ప్రసాదించే వారే గురువు అన్నారు. అలాంటి గురు పీఠాన్ని సందర్శించటం, సన్మానించటం సనాతన హిందూ ధర్మమని బిజెపి నేతలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మాదినేని లక్ష్మీనారాయణ,మాజీ అసెంబ్లీ కన్వీనర్ నిరంజన్ గుప్తా, బీజేవైఎం నాయకులు రమేష్, సురేష్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సిదప్ప, సీనియర్ నాయుకులు మాలపాటి హరిప్రసాద్, ధన తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహణ



ఆత్మకూరు, జూలై 10 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు, దేదేపా నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. గవర్నమెంట్ బడులలో విద్యార్థి విద్యార్థినీల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఈ మెగా పీటీఎం2.0లో (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) లో భాగంగా, జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాల నందు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక నేతలు కలిసి మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు,రాష్ట్ర తెలుగు ప్రధాన కార్యదర్శి గడిపుటి నారాయణస్వామి, మాజీ కన్వీనర్ సూరి నారాయణ, కందల ఓబుల పతి, వెంకట్ నారాయణ, కార్తీక్ లక్ష్మి, దేవమ్మ, హై స్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ ఆనందు, రామదాసు, అక్కులప్ప, గాలి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి అభివృద్ధికి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరం

యాడికి, జూలై 10 (అనంత ప్రభ)

విద్యార్థి అభివృద్ధికి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరం అని విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీ గుండా నారాయణస్వామి అన్నారు. గురువారం యాడికి మండల కేంద్రంలోని నంబర్ వన్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ గుండా నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, మానసిక ఒత్తిడికి గురికాకుండా ఇష్టంగా చదువుకోవాలని, జీవితంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరిచిపోకూడదని అన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని,



అలాగే చిన్న వయసులోనే విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఇంటిదగ్గర పిల్లలు ఏ విధంగా చదువుతున్నారని సమయం కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత నేత్ర వైద్యాధికారి మధుసూదన రాజు, స్కూల్ కమిటీ చైర్మన్ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రైతులకు, యువతకు ఉపయోగపడేలా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

పుట్టపర్తి, జూలై 10 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలో రైతులకు, యువతకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్రమంత్రి పుట్టపర్తికి వచ్చారు. అదే సమయంలో మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ కొత్తచెరువుకు వచ్చారు. ఈ ఇద్దరు మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టపర్తి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం నియోజకవర్గ పరిధిలో ఎక్కువమంది నిరుద్యోగ యువత ఉన్నారని వారికి ఉద్యోగాలు కల్పించేలా వ్యవసాయ అనుబంధ రంగ పరిశ్రమలను



ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎక్కువగా పండ్ల తోటలు, వేరుశనగ, మిర్చి, టమోటా వంటి పంటలు సాగవుతున్నాయని వీటికి అనుబంధంగా ఉండే పరిశ్రమలు ఏవైనా ఏర్పాటు చేస్తే ఇటు రైతులకు అటు యువతకు ఉపయోగపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇద్దరు మంత్రులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వీడ్కోలు పలికారు

## కూడేరు ఎంపీపీ స్కూల్ నందు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం

కూడేరు, జూలై 10 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని సంగమేశ్వర కాలనీ నందు ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రోజున మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రదేశాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ సమావేశాన్ని విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి వైభంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల నందు ఉపాధ్యాయులు విద్యార్థుల కు చిన్ననాటి నుండి క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన విద్యను అందిస్తున్న




ఆదర్శంగా నిలుస్తున్నటువంటి గురువులకు ఉపాధ్యాయులకు విద్యార్థిని తల్లిదండ్రులు స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## నేడు పి ఎ ఐ పై శిక్షణా కార్యక్రమం



యాడికి, జూలై 10 (అనంత ప్రభ)

నేడు యాడికి మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యాడికి ఎంపీడీవో వీరరాజు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధిత మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితర సంబంధిత అధికారులందరికి ఉదయం 9 గంటల 30 నిమిషాలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తప్పనిసరిగా అందరూ హాజరు కావాలని కోరారు

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు విహెచ్.రాయుడు




ఉరవకొండ, జూలై 10 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ తరఫున నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు విహెచ్.రాయుడు.రాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా "పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు" అనే అంశం గురించి పిల్లల తల్లిదండ్రులతోనూ, ఉపాధ్యాయులతోనూ ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.అదేవిధంగా పాఠశాల అభివృద్ధిపైన అవసరాలుపైన కూడా ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. జనసేన పార్టీ తరఫున పాఠశాల అభివృద్ధి కోసం సపోర్టుగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

ఈ సమావేశంలో బ్రహ్మసముద్రం మండల జెడ్పీటిసి ప్రభావతి నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు విహెచ్.రాయుడు ఎంఇఓ ఓబులపతి , ప్రధానోపాధ్యాయులు యశోద గారు, మరియు స్కూల్ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభకు మా ప్రభుత్వం అండగా ఉంది

ధర్మవరం, జూలై 10 (అనంత ప్రభ)

ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామానికి చెందిన వేటూరి పోతులయ్య, వేటూరి ధనమ్మ దంపతుల కుమారుడు వి.పవన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సాయి కబడ్డీ ట్రైనింగ్ అకాడమీ, హైదరాబాద్ %-% గచ్చిబౌలికి ఎంపిక కావడం హర్షణీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మవరంలోని ఎన్డీయే కార్యాలయంలో పవన్, కోచ్ పృథ్వీ లను స్వ-యంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, ధర్మవరంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో కోచ్ పృథ్వీ పర్యవేక్షణలో గత మూడు సంవత్సరాలుగా కబడ్డీ శిక్షణ పొందుతూ రెండు సార్లు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన పవన్, ఇప్పుడు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణా కేంద్రమైన సాయి అకాడమీలో స్థానం సంపాదించడం గొప్ప గౌరవం. పవన్ లాంటి యువ ఛాంపియన్లు మన ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం. గోట్లూరు గ్రామం నుండి జాతీయ వేదిక వరకు పవన్ చేసిన ప్రయాణం



కృషి, క్రమశిక్షణకు ప్రతీక. ఇటువంటి యువ ప్రతిభావంతుల ఎదుగుదలకై మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అవసం-మైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం, అని తెలిపారు. అలాగే గ్రామీణ నేపథ్యానికి చెందిన యువతకు సరైన మార్గనిర్దేశం, శిక్షణ అందినపుడు వారు ప్రపంచసా-యిలో రాణించగలరన్న దానికి పవన్ ఒక జీవంత ఉదాహరణ. కోచ్ పృథ్వీ మార్గదర్శనం, పవన్ యొక్క పట్టుదల ఈ ఘనతకు కారణం అయ్యాయని పేర్కొన్నారు

## జ్ఞానం, విద్యాభ్యాసం అందించటంలో గురువులే కీలకం -వేద వ్యాసుని జన్మ దినం

ఉరవకొండ, జూలై 10 (అనంత ప్రభ)

గురు పౌర్ణమి వేడుకలు జిల్లా అంతటా ఘనంగా జరుపుకున్నారు.

ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజున గురు పౌర్ణమిని జరుపుకుంటారు. ఈ సంవత్సరం గురు పౌర్ణమి జూలై 10, 2025 (గురువారం) నాడు వచ్చింది. గురువారం దేవతల గురువు బృహస్పతికి అంకితం చేయబడిన రోజు కాబట్టి, ఈసారి గురు పౌర్ణమి మరింత విశిష్టతను సంతరించుకుంది.గురు పౌర్ణమిని "వ్యాస పూర్ణిమ" అని కూడా అంటారు. దీనికి ప్రధాన కారణం:

వేద వ్యాసుని జన్మదినం: ఈ పౌర్ణమి రోజునే మహాభారతాన్ని రచించిన, వేదాలను నాలుగు భాగాలుగా విభజించిన వేద వ్యాస మహర్షి జన్మించారని పురాణాలు చెబుతాయి. ఈయనకు నివాళి అర్పించడానికి, ఆయన అందించిన జ్ఞానాన్ని స్మరించుకోవడానికి ఈ రోజును పండుగగా జరుపుకుంటారు.

గురు శిష్య పరంపర: ఈ రోజున తమ జీవితానికి



మార్గనిర్దేశం చేసిన గురువులను సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకుంటారు. గురువులు మనకు తెలియని విషయాలను బోధించి, అజ్ఞానాన్ని తొలగిస్తారు.

ఆదియోగి ఆవిర్భావం: యోగ సంస్కృతి ప్రకారం, శివుడిని "ఆదియోగి" (మొదటి యోగి) మరియు "ఆది గురువు" (మొదటి గురువు) గా భావిస్తారు. ఆదియోగి, ఆది గురువుగా పరిణామం చెందిన పౌర్ణమి రోజే గురు పౌర్ణమి అని సద్గురువు చెబుతారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు :గురు పౌర్ణమి వేడుకలుఘనంగా జరిగాయి. గురువుల పూజ: తమ విద్యాబుద్ధులు నేర్పిన గురువుల పాదాలకు పూజ చేసి, వారి ఆశీస్సులు తీసుకుంటారు.

వేద వ్యాసుని పూజ: వేద వ్యాసుని చిత్రపటాన్ని, విష్ణుమూర్తి, లక్ష్మీదేవి చిత్రపటాలను పండ్లు, పువ్వులు, కుంకుమ, పసుపు పూజా సామగ్రితో పూజించారు

దానధర్మాలు: పసుపు ధాన్యాలు, పసుపు వస్త్రాలు, పసుపు రంగు స్వీట్స్ దానం చేయడం ద్వారా జాతకంలో గురు గ్రహాన్ని బలపరచవచ్చని నమ్ముతారు.స్థానిక సాయిబాబా ఆలయాలు: షిర్డీ సాయిబాబాను సద్గురువుగా భావించి, సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించారు.జిల్లా లోని పుట్టపర్తి ప్రశాంతి నిలయం వంటి ఆధ్యాత్మిక కేంద్రాల్లో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.గురు పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, మన జీవితంలో గుర-ువుల పాత్రను గుర్తించి, వారిని గౌరవించాల్సిన ప్రాముఖ్యతను గుర్తుచేసే ఒక సందర్భం.అనేది భావన.

## ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ తరుపున రాబోయే ఎన్నికలో పోటీకి సై-శంకర్ మిత్ర బృందం

అనంతపురం, జూలై 10 (అనంత ప్రభ)

అనంతపురం నందు అల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభ - అక్టోబర్ 02పార్టీ ఆవిర్భావదినోత్సవ సందర్భముగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు పాల్గొనే జాతీయ మహా సభకు సుమారు ఒక లక్ష మందితో నిర్వహిస్తున్న జాతీయ మహాసభను విజయవంతము చేయాలని సంకల్పించడం జరిగింది

తీర్మానాలు - జాతీయఅంశాలు

జమిలి ఎన్నికలు నిర్వహణ ప్రతిపాదన రద్దు చట్టం చేస్తాం.

కేంద్ర దర్యాప్తు స్వతంత్ర సంస్థలు సిబిఐ, ఈ డి రద్దు చేస్తాం

ఎన్నికల సంఘం కమీషన్ నియామకం మరియు ఇతర రాజ్యాంగబద్ధ సంస్థల కమీషన్ల నియామక కమీటిలో (ఎ) సుప్రీం కోర్టు జడ్జి (బి) లోకసభలో అధికారపార్టీ బాధ్యులు (సి) ప్రతిపక్ష హోదా కల్గిన పార్టీల / పార్టీ ప్రతిపక్ష సభ్యులు ఉండి మెజార్టీ నిర్ణయం ద్వారా ఎంపిక చేస్తాం.

నీటిపారుదల, సాగునీటికి అవసరమయ్యే కాలువలు, డ్యాములు, ప్రాజెక్టుల నిర్వహణ మరియు రోడ్డు, రైలు మార్గాలకుఅటవీశాఖ అనుమతులు అవసరము లేకుండా చట్టం చేస్తాం

ఎస్.బి.ఐ.బ్యాంకును రద్దు చేసి, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చిన, నిల్వ ఉన్న సొమ్మును తిరిగి వెనిక్కి ఇవ్వాలి లేదా




రాష్ట్రవతి నిధికి జమ చేస్తాం, నాలుగు జాతీయ బ్యాంకులుగా చేసిన చట్టాన్ని రద్దు చేసి తిరిగి పాత వద్దతి ఇరువై ఆరు - ఇరువై ఏడు జాతీయ బ్యాంకులను తిరగి ఏర్పాటు చేస్తాం.

1-18 వయస్సు వచ్చేంత వరకు (ప్రతి బాల, బాలికలు) విద్యార్థులు విద్యాభ్యానం సొంత గ్రామం లేదా రెండు కిలోమీటర్లు లోపల ఉండేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్ది మెరగువరుస్తాం.

సుమారు నూరు టియంసి ల నీటి నిల్వతో దేశవ్యాప్తంగా సుమారుగా 1000 డ్యామ్లను నిర్మిస్తాం, రెండు నం లోవలే నిర్మించి ప్రజలకు సాగునీటి, త్రాగు నీరు అందేలా చేస్తాం ఇందుకు ఎన్ని ఎత్తిపోతల వధకాలైనా నిర్మిస్తాం.

రైల్వే సౌకర్యం కొత్తగా సుమారుగా 1.50 (ఒక లక్షాయాభైవేలు) కిలోమీటర్లు కొత్త రైల్వే మార్గం చేపట్టి ప్రస-్తతం ఉన్న రైళ్ల సంఖ్యను ముప్పై ఐదు వేల రైళ్లుగా(ముప్పై నాలుగు భోగిలతో) పెంచుతాం.

వయోజన విద్య (బి.టెక్, యమ్.టెక్. మెడిసిని) ను బలోపేతం చేస్తూ జె.యన్.టీ.యు ల సంఖ్యను 4500కు పెంచుతాం ప్రతి శాసన సభకు (ఎ) ఒక మేల్ జె.యన్.టీ.యు (బి) ఒక ఫిమేల్ జె.యన్.టి.యు ఏర్పాటు చేసి (వేరే వేరు ప్రదేశాల్లో / ప్రాంతాలల్లో /మద్య దూరం 50 కిలోమీటర్లు) ఉచితంగా విద్యను అందిస్తాం.

10 ప్రస్తుతం దేశంలో ఉన్న కోర్టులు సంఖ్యను అధనంగా స-ుమారుగా 40 వేలు గ్రామ కోర్టులు ఏర్పాటు చేసి ఏ అంశాన్ని అయినా 90 రోజుల్లో తీర్పు వచ్చేలా చేసి న్యాయ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దుతాం కోలిజియం వ్యవస్థను చట్టబద్దం చేస్తాం.ప్రతి గ్రామాన్ని 40 అడుగులు వెడల్పు తారు రోడ్డుతో దేశం మొత్తానికి అనుసంధానం అయ్యేలా రోడ్లును ప్రభుత్వ ఆధ్వర్యములో నిర్మిస్తాం.

500 ఓటర్లు ఉన్న ప్రతి గ్రామాన్ని ఒక వంచాయతీగా తీర్చిదిద్ది నర్పంచ్, పంచాయతీ రాజ్ వ్యవస్థను కొత్తగా తీర్చిదిద్దుతాం.

ప్రస్తుతం ఉన్న (2004 సం౹౹ వరకు ఉన్న) లోకనభ స్థానాల సంఖ్య 543, రాజ్యనభ స్థానాల సంఖ్య 245, అన్ని రాష్ట్రాల శాసన సభ, మండల స్థానాల సంఖ్యభౌగోళిక స్వరూపం మా-ర్చకుండా, రాష్ట్ర భౌగోళిక స్వరూపం, జిల్లాల భౌగోళిక స్వరూపం మరియు సంఖ్యను మార్చకుండా ఎప్పటికీ అలాగే ఉండేలా పార్లమెంట్ చట్టం తెస్తాం (కొత్త రాష్ట్రాల ఏర్పాటు నిర్మాణం నిషేదం. చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జున రాష్ట్ర అధ్యక్షులు బాలగొండ.శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం అనంతపురం ప్రెస్ క్లబ్ నందు నిర్వహించడం జరిగింది

## సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్,

పుట్టపర్తి, జూలై 10 (అనంత ప్రభ)

పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో గురు పూర్ణిమ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా మహా సమాధిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

అచ్చెన్నాయుడు , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి తో పాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్ జే రత్నాకర్ మహా సమాధిని దర్శించుచున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువులో ఏర్పాటుచేసిన మెగా పిటిఎం 2 కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ బాబు, సత్య సాయి మహా-సమాధిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. నవంబర్ లో జరిగే బాబా 100 వ శతజయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

అనంతరం నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు సత్య సాయి ఎయిర్పోర్ట్ చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రికి సత్య సాయి జిల్లాకి చెందిన




మంత్రులు సవితమ్మ ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి , పరిటాల సునీతమ్మ , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్ ,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ , మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ముఖ్యమంత్రి కి వీడ్కోలు పలికారు.సత్యసాయి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేశ్ సత్య సాయి జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా నియోజకవర్గాల సమస్యలపై చర్చించారు అదేవిధంగా పార్టీ కార్యక్రమాలపై వ్యక్తిగతంగా మాట్లాడారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ తో కలసి మంత్రి నారా లోకేష్ సత్య సాయి ఎయిర్ పోర్ట్ నుంచి బెంగళూరుకు తరలి వెళ్లారు.నారా లోకేష్ కు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు ఘనంగా వీడ్కోలు పలికారు